1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | ఫిబ్రవరి 21, 2024 | www.navatelangana.com

పీఎం కిసాన్
ఈ కేవైసీ తప్పనిసరిగా చూసుకోవాలి

నవతెలంగాణ- కేతపల్లి

మండల పరిధిలో పీఎం కిసాన్ ద్వారా ప్రస్తుతం లబ్ధి పొందుతున్న రైతులందరూ కూడా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి అని నకిరేకల్ సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు నాయక్ చెప్పారు. మంగళవారం కోర్లపాడు గ్రామంలో జరుగుతున్నా ఈ కేవైసీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు .ఈ సందర్భంగా రామారావు నాయక్ మాట్లాడుతూ కేతేపల్లి మండల పరిధిలో అన్ని గ్రామాలలో 364 మంది రైతులు పీఎం కిసాన్ ఈ కేవైసీ చేయించుకోలేదన్నారు. 250 మంది రైతులు ఇప్పటివరకు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసుకోలేదని చెప్పారు. ఈకేవైసీ చేయించుకొని రైతులు మీయొక్కగ్రామాలకు వస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం, ఏఈఓ లు బాలరాజు,వీరేష్,ఉమేష్ పలువురు రైతులు పాల్గొన్నారు .

పరామర్శించిన నోముల భగత్

నవతెలంగాణ -పెద్దవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంపెద్దవూర మండలం నీమానాయక్ తాండ పంచాయతీ పరిధిలోని ఊరబావి తాండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామావత్ శ్రీదేవి కుమార్తె గత కొద్దీ రోజులుగాఅనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని మంగళవారం మాజీ ఎంఎల్ ఏనోముల భగత్ వారి నివాసానికి వెళ్లిపరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్,శివాజి నాయక్, శ్రీకర్ నాయక్, ఆంగోతు గోపి నాయక్, లక్ష్మణ్ నాయక్, ముని నాయక్, రామావత్ నిరంజన్,లక్ష్మణ్ నాయక్, నగేష్ రావు,రమేష్, గోపి నాయక్, సేవ్య నాయక్, బాలు నాయక్, రంగా తదితరులు పాల్గొన్నారు.


ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ




- పర్యావరణానికి అనుమతి
- అభిప్రాయాలనురికార్డ్ చేసిన అధికారులు
- ప్లకార్డుతో హెచ్ఆర్ఎఫ్ నాయకుడు నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా దామరచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం వద్ద సుమారు రూ.30వేల కోట్లతో టీజెన్కో నిర్మిస్తున్న 4వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే 80శాతం పనులు పూర్తికాగా మంగళవారం కలెక్టర్ హరిచందన అధ్యక్షతన నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ జెన్కో సీఎండి రిజ్వీ సంబంధిత శాఖల అధికారుల ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసింది. ప్లాంట్ ఏర్పాటుకు ముందు 2015లో మొదటిసారి ప్రజాభిప్రాయ సేకరణ జరగగా పలు అభ్యంతరాల నడుమ నిర్మాణ పనులకు అనుమతులు లభించాయి. పూర్తిస్థాయి అనుమతులు వచ్చే క్రమంలో ప్లాంట్ ఏర్పాటుతో జీవలు, వన్యప్రాణులు అంతరించిపోయే ప్రమాదం ఉందని, అమ్రాబాద్ టైగర్ జోన్ సమీపంలో పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం వల్ల వన్య ప్రాణులకు ముప్పు వాటిల్లనుందని, పనులను నిలిపివేయాలని పలువురు చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ప్లాంట్ ఏర్పాటుపై మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జారీ చేయడంతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మరో విడత ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ చందనదీప్తి ఆధ్వర్యంలో పలువురు డీఎస్పీలు, సీఐలతో సుమారు 500 మంది పోలీసులతో పర్యవేక్షణ నిర్వహించారు. బాధితులు ఆందోళన చేయకుండా ఆయా సమీప గ్రామాల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఉదయమే పోలీసులు, నిఘా వర్గాలు హెచ్చరించడం జరిగిందని పలువురు ఆరోపించారు.



ప్లకార్డుతో హెచ్ఆర్ఎఫ్ నాయకుడు నిరసన



ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుండగా మానవహక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు నంద్యాల హరేందర్ ప్ల కార్డుతో నిరసన తెలిపారు. అభిప్రాయ సేకరణలో తమకు అవకాశం ఇవ్వాలని కోరగా కలెక్టర్ చొరవ తీసుకుని మాట్లాడిందెందుకు అవకాశం ఇచ్చారు. ప్రజాభిప్రాయ సేకరణ సరిగా జరగలేదన్నారు. కాపీ రైట్స్ ఉల్లంఘన జరిగిందన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న దక్కన్ క్రోమైడ్ వ్యర్థాలు 20 ఏళ్లుగా తొలగించడం లేదని, వర్షాలు పడ్డ ప్రతిసారి మూసి ద్వారా ఆ వ్యర్థాలను కృష్ణాలో కలుపుతున్నారన్నారు. అదేవిధంగా థర్మల్ విద్యుత్ ప్లాంట్ ద్వారా వెలువడే బూడిద నిమిషానికి పది టన్నుల వస్తుందని దానిని ఎక్కడ వేస్తారని ప్రశ్నించారు. రామగుండం ప్రాజెక్టులో వ్యర్థాలను గోదావరి నదిలో కలుస్తున్నాయని కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ప్లాంట్ ద్వారా కిన్నెరసాని నదిలో కలుస్తున్నాయని పేర్కొన్నారు. దీని ద్వారా జలచర జీవులతోపాటు దానిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ప్రాజెక్టు కోసం దామరచర్ల మండలంలో 4 వేల ఎకరాల ఫారెస్ట్ భూమికి బదులుగా దేవరకొండ సమీపంలో భూమిని సేకరించారని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా రాంపల్లి రిజర్వాయర్ నింపితే ఆ భూములు ముంపు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధక్షుడు కెతావత్ శంకర్నాయక్, నాయకులు స్కైలాబ్నాయక్, మహబూబ్అలీ, సామాజిక కార్యకర్త చెన్నకేశవరెడ్డి, మానవహక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు హరిందర్, ఆడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సురేష్బాబు, జెన్కో డైరెక్టర్ అజయ్, ఆర్టీవో చెన్నయ్య, డీఎస్పీ రాజోభిర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాంట్ బాధితులకు న్యాయం చేయాలి - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ప్లాంట్ ఏర్పాటు సమయంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. అందరికి అవకాశాలు కల్పించాలి. పవర్ ప్లాంట్ నిర్మాణంతో అనేక మంది తమ భూములను కోల్పోయినప్పటికి ఉద్యోగాలు, పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. గతంలో జరిగిన భూముల కుంభకోణంలో విచారణ చేపట్టి బాధితులపై చర్యలు తీసుకోవాలి.

ఉపాధి అవకాశాలు కల్పించాలి
మాజీ ఎమ్మెల్యే బాస్కర్ రావు



పవర్ ప్లాంట్ నిర్మాణంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని, ప్లాంట్ నిర్మాణం తన హయాంలో ప్రారంభమైంది. ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులందరికి పరిహారం అందించడంతోపాటు సమీప గ్రామాల ప్రజలందరికి మౌలిక వసతులు కల్పించాలి. మిగిలిన పనులు వెంటనే పూర్తి చేయాలి. నా హయాంలో ఈ ప్రాంత మంజూరు కావడం ఎంతో ఆనందం కలిగించింది.

ప్రభావితం గల గ్రామాలకు నష్ట పరిహారం ఇవ్వాలి
ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి



యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ మళ్లీ ఎందుకు పెట్టాల్సి వచ్చిందో ప్రజలకు వివరించాలి. ప్రాజెక్టు ఏర్పాటు చేసే ముందు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఆ సమయంలో విదేశీ బొగ్గు వాడుతామని చెప్పారు. దానివలన పరిసర ప్రాంతాల ప్రజలకు భూములకు జంతువులకు వాతావరణానికి ఎలాంటి కాలుష్యం, ప్రాణాపాయం ఉండదని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు స్వదేశీ బొగ్గును వాడేందుకు చూస్తున్నారు. దీనిపై న్యాయస్థానంకు వెళ్లడం వల్ల మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు.. ఎందుకు స్వదేశీ బొగ్గు వాడుతున్నారో, మాట మార్చాల్సిన అవసరం ఎందుకొచ్చిందో ప్రజలకు వివరించాలి. ప్లాంటు నిర్మాణం సమయంలో 40శాతం గ్రీనరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఒక్క మొక్క కూడా నాట లేదు. ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయి ఇప్పుడు గ్రీనరీ లేక, చెట్లు లేక గాలి, నీరు కలుషితమవుతున్నాయి దాని ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటిపై నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించం
రూ.80కోట్లు పరిహారం ఇచ్చాం
జెన్కో డైరెక్టర్ అజయ్

యాదాద్రి పవర్ ప్లాంట్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించమని జెన్కో డైరెక్టర్ అజయ్ తెలిపారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఆయన వివరణ ఇచ్చారు. దామరచర్ల మండలంలో గల ఫారెస్ట్ భూములకు బదులుగా దేవరకొండ శివారు ప్రాంతంలో 18వేల హెక్టార్లకు రూ.80కోట్లు వెచ్చించాం. 2020 సంవత్సరం నాటికి ప్లాంట్ పూర్తి కావాల్సి ఉండగా కోవిడ్ కారణంగా 10వేల మంది కార్మికులు సొంత గ్రామాలకు వెళ్లిపోవడంతో ఆలస్యం జరిగిందన్నారు. ఫిబ్రవరి. 2025 నాటికి ప్లాంట్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో 25,900 మొక్కలను నాటామని, గ్రీన్బెల్ట్ డెవలప్ చేస్తామన్నారు. కాలుష్యం లేకుండా గ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి బొగ్గును కాల్చడం జరుగుతుంది, దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు ఉండదు. ప్లాంట్కు సంబంధించిన సమస్యలపై గతంలో 25 దరఖాస్తులు వచ్చాయని ప్రస్తుత ప్రజాభిప్రాయ సేకరణలో సైతం మరో 27 దరఖాస్తులు వచ్చాయని వీటిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు.



కమ్యూనిస్టు రాజ్యంలో పేదలందరికీ న్యాయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కమ్యూనిస్టు పార్టీ రాజ్యంలోనే పేదలకు అందరికి సమానమైన న్యాయం దక్కుతుందని అటువంటి రాజ్య స్థాపన కోసం అనేకమంది అమరవీరులు కడవరకు ఎర్రజెండా నాయకత్వంలో పేద ప్రజలకు కోసం పోరాడి వారి హక్కుల సాధన కోసం ఉద్యమించి జనాల్లోనే కలిసిపోయారని సీపీఐ(ఎం) జూలకంటి రంగారెడ్డి గుర్తు చేశారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో అమరజీవి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఐదో వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా బానిసత్వానికి గురవుతున్నటువంటి ప్రజలందరినీ ఏకతాటి పై తీసుకుని వచ్చి వారి ద్వారా గ్రామాల్లో దండోరా మోగించి నిజానికి వ్యతిరేకంగా జరిగిన మహోత్తర పోరాటంలో అగ్ర భాగానండి పోరాడినటువంటి వీరుడు కామ్రేడ్ నంద్యాల శ్రీనివాస రెడ్డి అని అన్నారు. నిర్బంధాలు దౌర్జన్యాలు జరిగిన వాటికి తట్టుకొని నిలబడి గడ్డి పరక లాంటి ప్రజానీకానికి గుతపలు పట్టుకొని నిలబడే శక్తిని ఇచ్చినటువంటి ధీరులు అని తెలిపారు.నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వంతో నేటి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములై ప్రజల హక్కుల కోసం పోరాడి ఎర్రజెండా మరింత ఎరుపెక్కే విధంగా పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమరెడ్డి,తిరుపతి రామూర్తి,రాగిరెడ్డి మంగారెడ్డి, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, పగిడోజు రామూర్తి, సత్యనారాయణ రావు, వీరాచారీ, కుమారులు , నాయకులు నంద్యాల వేణుధర్ రెడ్డి, నాయకులు కందుకూరు రమేష్, పిల్లుట్ల సైదులు, కన్నెకంటి రామకృష్ణ, రామారావు,ఆశీర్వాదం,తదితరులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తిని సేవ రూపంలో కొనసాగించడం అభినందనీయం

పోరాట స్ఫూర్తిని సేవ రూపంలో కొనసాగించడం అభినందనియమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస రెడ్డి వర్ధంతి సందర్భంగా నంద్యాల వేణుధర్ రెడ్డి, నంద్యాల కృపాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మనవరాలు డాక్టర్ నంద్యాల చరిత, నంద్యాల సృజన సహకారంతో వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ సాయుధ పోరాటం లో రాజీలేని పోరాటం నిర్వహించి జైలు జీవితం గడిపి తిరిగి వచ్చి మళ్లీ అదే ప్రజల కోసం జరిగిన ప్రజా పోరాటంతో ఎమ్మెల్యేగా గెలిచారని చెప్పారు. కుమారులు కూడా ఈ రోజు ప్రజా సేవకు ఉపయోగ పడే కార్యాలయ నిర్మాణం కు సహకరిస్తూ ఇటువంటి ఉచిత మెడికల్ క్యాంప్లు పెట్టడం అభినందనియమని పేర్కొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ -పెద్దవూర



విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం సాయత్రం చోటు చేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గర్నేకుంట గ్రామానికి చెందిన రైతు చిట్టిమల్ల శ్రీను (39)ఈ నెల 19 న సాయిత్రం 4 గంటల సమయం లో గ్రామ శివారులోతన వ్యవసాయ భూమిలో బోరులో వున్న మోటార్ పని చేయక పోవడం తో కొద్దీ దూరంలో గల ట్రాన్స్ ఫార్మర్ ఫ్యూజ్ కొట్టేసిందని చూసి, ఫ్యూజ్ వేసేందుకు ట్రాన్స్ ఫార్మర్ ను ఆఫ్ చేసి పైకి ఎక్కాడు. కానీ ట్రాన్స్ ఫార్మర్ సరిగా ఆఫ్ చేయక పోవడంతో శ్రీను కు ప్రమాదవషాత్తు కరెంట్ షాక్ గురై కింద పడిపోయాడు. భార్య జయమ్మ గమనించి అతని ఆటో లో ఆసుపత్రికి తరలిస్తుండగా సోమవారం సాయత్రం సుమారు 4.30 గంటల సమయంలో మార్గమధ్యలో చనిపోయాడని పోలీసులు తెలిపారు.మృతుడి కి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.మృతుడి భార్య జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునామని తెలిపారు.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలూ కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

నవతెలంగాణ- దేవరకొండ



ఇంటర్ పదవ తరగతి పరీక్షలకు వెళుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుల, కార్యదర్శి ఆకారం నరేష్, ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో జరగబోయే ఇంటర్, పదోతరగతి పరీక్షలకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఇంటర్ ప్రాక్టికల్స్ లో అనేక పొరపాట్లు జరిగాయన్నారు . నియోజకవర్గంలోని డిండి వేంకటేశ్వర ఒకేషనల్ కళాశాలలో పిల్లలు లేకుండా ప్రాక్టికల్స్లో మార్కులు వేసినట్టు ఆరోపించారు. దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్లు తాగి విధులకు హాజరైనా ప్రిన్సిపాల్ పట్టించుకోలేదన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు నల్లగొండ జిల్లాలో ఒక గందరగోళం పరిస్థితుల్లో జరిగాయన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పరీక్షలు నిర్వాహణ పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్ అధ్యక్షతన ఒక ప్రత్యేకమైన కమిటీ వేసి పర్యవేక్షణ లోపం లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, రామావత్ లక్ష్మణ్,బుడిగ వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల భవనాలను త్వరగా పూర్తి చేస్తా :ఎమ్మెల్యే

- ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

నవతెలంగాణ -మిర్యాలగూడ



ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు .మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. జిల్లా ఇంటర్ అధికారి దస్రు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు భయం లేకుండా పరీక్షలు రాయాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి సబ్జెక్టులు చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. అనంతరం అనేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధనరాజ్ అధ్యాపకులు హెమ్లా నాయక్, పద్మ, వెంకటరమణ ప్రణతి, శిఖ, సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవో అనురాధను సన్మానించిన ఎంపీపీ

నవతెలంగాణ - చండూరు



నూతన ఎంపీడీవో అనురాధ ఇటీవల బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మంగళవారం ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ శాలువా తో ఘనంగా సన్మానించారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

పథకాల యూనిట్ల గ్రౌండింగ్ను మార్చి నాటికి పూర్తి చేయాలి

- ప్రతినెల ఒక ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాలి
- 12,835.58 కోట్ల తో రూపొందించిన రుణ ప్రణాళికను విడుదల
- అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటేల్



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న అన్ని పథకాల యూనిట్ల గ్రౌండింగ్ను మార్చి నాటికి పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ లు ప్రతినెల ప్రభుత్వ శాఖల సహకారంతో కనీసం ఒక ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. సామాజిక భద్రత పథకాల అమలలో ఇంకా పురోగతి తీసుకురావాలన్నారు. బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసి అన్ని ప్రభుత్వ పథకాల యూనిట్లు మార్చినాటికి గ్రౌండ్ చేయాలని, ప్రాధాన్యత రంగం కింద విద్యా రుణాలను ఇంకా పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా 2024- 25 సంవత్సరాలకు సంబంధించి 12,835.58 కోట్ల రూపాయలతో రూపొందించిన వనరుల ఆధారిత రుణ ప్రణాళికను విడుదల చేశారు. 2023 సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఎజిఎం గౌమతి, నాబార్డు డిడియం వినయ్ కుమార్, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, ఎల్డిఎం స్వామి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు, బ్యాంకు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



వైభవంగా గీతా మందిరం వార్షిక బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ -నకిరేకల్

పట్టణంలోని గీతా మందిరంలో శ్రీమద్ భగవద్గీత మందిర 26వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కనుల పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగీతా మందిరం చైర్మన్ పబ్బతి వెంకన్న, ప్రతినిధులు పానుగంటి మల్లయ్య సముద్రాల కృష్ణయ్య మందిరం మాజీ అధ్యక్షురాలు వీర్లపాటి జయమ్మ అంతయ్య, గంజి మారయ్య, కూరెళ్ల వెంకన్న, మంచుకొండ సోమయ్య, వీరవెల్లి శ్రీధర్, గుండా వెంకటయ్య, అరుణ బ్రహ్మదేవర లక్ష్మయ్య కొత్తూరు వెంకన్న, వీర్లపాటి కౌసల్య జానయ్య, అనంతుల చంద్రయ్య, బొల్లం కృష్ణమూర్తి, పున్న విజయలక్ష్మి, వెంకాయమ్మ , వీరవెల్లి రాగ కవిత, కందాల శ్రీనివాస్ రెడ్డి, బచ్చు హనుమంతు, టేకుల కృష్ణారెడ్డి, గుర్రం శకుంతల, వీర్లపాటి విజయమ్మ, యాళ్ల పద్మ, భూపతి లక్ష్మి, మీలా సత్యనారాయణ, పండగ సునీత, శ్రీలక్ష్మి, బచ్చు శ్రీదేవి, రాచకొండ పద్మ , సోమ గీత పాల్గొన్నారు.

క్రీడాలతోనే మానసిక ప్రశాంతత

- జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



క్రీడలతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని,యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన క్రికెట్,వాలీబాల్, క్యారం,షటిల్ వంటి క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.యువత క్రీడా కిట్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్,ఉపాధ్యక్షులు గంట కృష్ణ,జిల్లా నాయకులు లపంగి నరసింహ,బచ్చు రామకృష్ణ,మర్రిగూడ టౌన్ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య,ఎంపీటీసీలు సిలివేరు విష్ణు,మమతాగోపాల్,బంతిలాల్,కోలుకులపల్లి యాదయ్య,చెరుకు శ్రీరాములు,పందుల పాండు గౌడ్,కొంపల్లి నాగరాజు,మోడల్ స్కూల్ చైర్మన్ పందుల కృష్ణ ,సైదులు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు నిధులు విడుదల చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించకుండా తక్షణమే రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసలు ఎన్ని ఎకరాల వరకు రైతుబంధు నిధులు ఇస్తుందో స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు మూడు ఎకరాల వరకు మాత్రమే రైతుబంధు డబ్బులు అకౌంట్ లో పడ్డాయని మూడు ఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతులకు నేటికీ రైతుబంధు నిధులు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. డిసెంబర్ నెలలో వచ్చే నిధులు ఇప్పటివరకు రైతులకు అందలేదని రైతు పొలాలు దున్ని నాట్లు వేసే సమయానికి ఈ నిధులు ఎంతో అవసరం అవుతాయని పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ప్రతి సీజన్కి రైతులకు రైతుబంధు సాయం అకౌంట్లో పడ్డాయని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | ఫిబ్రవరి 21. 2024 | www.navatelangana.com

ఎంపీడీఓ,ఎస్ఐలకు సన్మానం

నవతెలంగాణ-నూతనకల్

మండల అభివృద్ధి అధికారి సునీత, మండల ఎస్సై జూకూరు సైదులును మండలపరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు గోరుగంటి ఉషారామ్‌కిషన్‌రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పుల పాపయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ లావణ్య, నాయకులు వేల్పులవెంకన్న దేశపంగు మురళి, నాగరాజు, ఎల్లయ్య,బొద్దని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నిత్యకల్యాణం

నవతెలుగాణ-మఠంపల్లి

శ్రీలక్ష్మీనర్సింహాస్వామి వారి దేవస్థానం మట్టపల్లి మహాక్షేత్రంలో మా మంగళవారం శ్రీస్వామి వారికి నిత్య కల్యాణం,గరుడ సేవ దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహామూర్తి, ఆంజినేయ చార్యులు వార్లచే శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్యాణం వెంకటే శ్వరరావు, శేషరత్న వీరస్వామి దంపతులు, సీఐ చరమందరాజు, దేవస్థాన అనువంశిక ధర్మకర్త చైర్మెన్ చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్, కార్య నిర్వాహణాధికారి సిరికొండ నవీన్ పాల్గొన్నారు.





వేణుగోపాలస్వామి కల్యాణం

నవతెలుగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లిలో నేటినుండి ఈనెల 25 వరకు శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆ ఉత్సవ కమిటీ చైర్మెన్ సింగారపు అరుణాసైదులు మంగళవారం తెలిపారు.సాంస్కృతి కార్యక్రమాలు, కోలాట,భజన కారక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఆయన వెంట ఆలయ ఇన్‌చార్జి ఈఓ ఎంపీ లక్ష్మణ్‌రావు ఉన్నారు.



పల్స్‌పోలియోపై మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

మార్చి 3వ తేదీ నుండి నిర్వహించే జాతీయ పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమం గురించి మున్సిపల్‌పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి ఆధ్వర్యంలో మండలస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ పోలియో చుక్కల కార్యక్రమానికి ప్రజాప్రతినిదులు, అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, డాక్టర్ మల్లెల వందన,ఎంపీడీఓ లాజర్, ఎంఈఓ శాంతయ్య సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, సీహెచ్ఓ మాలోతుబిచ్చునాయక్, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



పోలియోచుక్కల కార్యక్రమంపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తిరుమలగిరి ఆధ్వర్యంలో మంగళవారం మార్చినెల 3వ తేది నుండి నిర్వహించే జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై అరోగ్య సిబ్బందికి,ఆశాకార్యకర్తలకు అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంత్సరాల పిల్లలకు పోలియో 3వ తేదీన చుక్కల కేంద్రం ఏర్పాటు చేసి పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.4,5వ తేదీలలో టీమ్‌ల వారీగా ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కల కార్యక్రమం మొబైల్ టీమ్ ద్వారా సంచారజీవులు, ఇటుకబట్టీల వద్ద, స్లమ్‌ఏరియాలో తిరిగి చుక్కలు వేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఖైరున్నిషాభేగం, ఎంఎల్‌హెచ్‌పీలు, అరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఆటో యూనియన్ అధ్యక్షునిగా పులుగుజ్జు వెంకన్న

నవతెలంగాణ-మద్దిరాల

శ్రీ రామలింగేశ్వర ఆటో యూనియన్ మద్దిరాల మండల అధ్యక్షునిగా పులుగుజ్జు వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆటో యూనియన్ నాయకులు తెలిపారు.మంగళవారం మండలకేంద్రంలో ఆటోయూనియన్ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షునిగా బరపటి రవీందర్, కోశాధికారిగా రాంపాక వెంకన్నలను ఇన్నుకున్నట్టు తెలిపారు.



నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కాసాలపాడు గ్రామంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ మంగళవారం ఈజీఎస్ నిధుల కింద మంజూరైన నిర్మాణపనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆలయ చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగశ్రీనుగౌడ్, యూత్‌కాంగ్రెస్‌మండల అధ్యక్షులు సిగనబీర్,గ్రామపంచాయతీ కార్యదర్శిరాజు, బొల్లంలింగస్వామి, పాల్గొన్నారు.

విద్యార్థులు మనోధైర్యం కోల్పోవద్దు

- రెండు కుటుంబాలకు న్యాయం చేసేందుకు కృషి
- సావిత్రిబాయిపూలే, ఫాతిమాభేగంలను స్ఫూర్తిగా తీసుకోవాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

విద్యార్థులు మనోధైర్యంతో ఉండాలని, తరగతి గదిలోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు.మంగళవారం ఇమంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, కొంకటి లక్ష్మినారాయణ, రాంబాబునాయక్‌లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యతో పాటు, షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రతను పెంచాకోవాలన్నారు.ఒత్తడికి లోనవకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు.సమస్యలకు చావే కారణం కాకూడదని, సమస్యలు ఉంటే టీచర్లకు, తల్లిదండ్రులకు తెలియజేసి నివృత్తి చేసుకోవల్లన్నారు.బాలికలు సావిత్రి బాయిపూలే, ఫాతిమాభేగంలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశభవిష్యత్‌కు ఆడపిల్లలే ఆధారం, అభివృద్ధి అన్నారు. భువనగిరి, సూర్యాపేట జిల్లాలలో జరిగిన సంఘటనలు యావత్తు తెలంగాణ దిగ్భ్రాంతి చెందిదన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని సంక్షేమ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టి మానసిక నిపుణులచే విద్యార్థులకు మానసిక ఒత్తిడికి లోనవకుండా



తరగతులు చేపట్టే విధంగా కమిషన్ ప్రభుత్వానికి సిపార్సు చేస్తుందని తెలిపారు. రెండు కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్సగ్రేషియా, ఉద్యోగం అందేలా సిఫార్స్ చేస్తామన్నారు. ముందుగా ఉపాధ్యాయులు, అధ్యాపకులతో సమావేశమై జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి విద్యార్థులతో తరగతి గదిలో వైష్ణవి, హస్మితల తోటి స్నేహితులు, తోటి విద్యార్థులతో కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెయిర్‌వెల్ కార్యక్రమం, తదుపరి సంఘటనలు విడివిడిగా అడిగి తెలుసుకున్నారు.ప్రతి పాఠశాలలో విద్యార్థులు పరీక్ష సమయంలో మనోధైర్యాన్ని కోల్పోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒత్తిడి పెంచొద్దన్నారు.స్నేహపూర్వక వాతావరణంలో పరీక్షలు రాసేవిధంగా ప్రోత్సాహించాలని సూచించారు. తదుపరి పాఠశాల, కళాశాల వసతిగృహాన్ని కమిటీ సందర్శించి గదులు, మరుగుదొడ్లను పరిశీలంచారు.తదుపరి వైష్ణవి ఇంటికి వెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.అదేవిధంగా హస్మిత కుటుంబసభ్యులను కూడా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఓదార్చారు..కుల సంఘాల నాయకులు జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలో తాగునీరు కొరకు ఆర్ఓ ప్లాంట్, నాణ్యమైన ఆహారం అందించాలని, మరుగుదొడ్ల మరమ్మతులు, ప్రహరీల నిర్మాణం,సీసీ కెమెరా లు పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కమిషన్‌కు వివరించారు.ముందుగా కొత్త వ్యవసాయ మార్కెట్ వసతిగృహంలో కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, సభ్యులను మర్యాదపూర్వకంగా కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వానికి అందజేసిన ప్రాథమిక నివేదికతో పాటు, ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యుల వివరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఏఎస్పీ నాగేశ్వరావు, డీఎస్పీ రవి, ఆర్డీవో కృష్ణయ్య, డీటీడీఓ శంకర,ఎస్సీవెల్ఫేర్ అధికారిణి లత, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఆర్‌సీఓ అరుణకుమారి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత,కమిటీ సభ్యులు జ్యోతిపద్మ, ఓఎస్‌డీ ఉమా మహేశ్వరీ, డాక్టర్ అనిల్, డాక్టర్ స్రవంతి,కులసంఘాల నాయకులు కోట గోపి, చిన్న శ్రీరాములు, బోడ శ్రీరాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, నర్సింహారావు, గుద్దేటి ఎల్లయ్య, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

- ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-మోతె

విద్యార్థినుల ఆత్మహత్యలపై ప్రభుత్వ సమగ్రదర్యాప్తు జరిపించాలని ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం గత శనివారం ఆత్మహత్యకు పాల్పడిన సూర్యాపేట జిల్లా మోతె మండలపరిధిలోని బుర్కచర్ల గ్రామానికి చెందిన ఇరుగు హస్మిత కుటుంబాన్ని ఆమె పరామర్శించి మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని గురుకుల పాఠశాలల సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించి ఆడబిడ్డల ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలల్లో వరుస ఆత్మహత్యలతో తన మనస్సు



కలిచివేసిందన్నారు. రెండు వారాల కింద భువనగిరి గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం మళ్లీ ఇమాంపేట గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడటం ఎంతో విచారకర మన్నారు.గురుకులాల్లో అసలేం జరుగుతుందోనన్న కోణంలో సమీక్ష చేయాలని కోరారు.గురుకులాలు ఏర్పాటు చేసి లక్షలాది విద్యార్థినులు విద్యనభ్యసిస్తుంటే ఇలాంటి సంఘటనలు పరంపర కొనసాగడం ప్రభుత్వ అసమర్థత కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందని తెలిపారు.పాఠశాలల్లో ఆడపిల్లలు సున్నితంగా ఉంటారు కాబట్టి ఆత్మహత్య చేసుకునే స్థాయికి ఎందుకు ఒత్తిడి చేస్తున్నారని ప్రశ్నించారు.సిలబస్ బాగా లేకపోవడం.. కౌన్సెలింగ్ చేసే వారి సంఖ్య తక్కువ ఉండడమా..? సౌకర్యాల కొరత కారణమా? నాణ్యమైన ఆహారము అందడం లేదా అనే కోణంలో సమీక్షించాలన్నారు.కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం గురుకులాలను సమీక్షలు నిర్వహించకపోవడం ఆందోళన కలిగిస్తుందని బాధ వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.పరీక్షల సమయంలో విద్యార్థినుల మానసిక ఒత్తిడి తొలగించే విధంగా కౌన్సిలర్ల సంఖ్య ను పెంచాలని కోరారు.విద్యార్థుల తల్లిదండ్రులు మార్కుల కోసం వారిపై ఒత్తిడిని పెంచొద్దన్నారు.ఈ సందర్భంగా హస్మిత చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు శీలం సైదులు ,ఇవాలాపురం ఎంపీటీసీ కవిత, మాజీ ఎంపీపీ ఝాన్సీ పాల్గొన్నారు.

సీలింగ్‌భూములకు పట్టాలివ్వాలని వినతి

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని ఆయా గ్రామాలలో జేన్నారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి పేరున ఉన్న వందలాది ఎకరాల సీలింగ్ భూమిని కాస్తు, కబ్జాలో ఉన్న రైతులకు వెంటనే పట్టా చేసి పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వాలని కాంగ్రెస్ మండల నాయకులు పాల్వాయి సూరయ్య మంగళవారం గాంధీ భవన్‌లో ధరణి పోర్టల్ రాష్ట్ర చైర్మెన్ కోదండరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఆయా భూముల కబ్జాలో ఉన్న రైతుల తగిన ఆధారాలను అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) మద్దిరాల మండల కార్యదర్శి భాస్కర్,కాంగ్రెస్ నూతనకల్ మండల నాయకులు పాల్వాయి నగేష్,పాల్వాయి నాగరాజు, రైతులు ఉన్నారు.



పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

మార్చి 18 నుండి ఏప్రిల్ 2వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ రమణారెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై నిర్వహించిన మండల స్థాయి సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులు భయాందోళనలకు గురి కావొద్దన్నారు.ప్రశాంత వాతావరణంలో,స్వేచ్ఛగా పరీక్షలు రాయాలన్నారు.మండలంలోని అధికారులు ప్రధానోపాధ్యాయులు పరీక్షాకేంద్రాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ భీమ్‌సింగ్‌నాయక్, ఎంఈఓ బోయిని లింగయ్య,ఎస్సై ఏడుకొండలు,కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కొండగడుపుల యాకయ్య,గిరిజనసంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నీలారాణి,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలత,మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా పాల్గొన్నారు.

విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సంకల్పించిన విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ శాఖ అధ్యక్షులు చిరబోయిన హనుమంతు కోరారు. ఆయన మంగళవారం మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.బుధవారం తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు నుండి ప్రారంభమయ్యే విజయ సంకల్పయాత్ర మధ్యాహ్నం రెండు గంటలకు తిరుమలగిరికి చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సుభాష్‌రెడ్డి, కొండ సోమయ్య, మూల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

నవతెలంగా-నూతనకల్

మండల పరిధిలోని దిర్శనపల్లి, పెద్దనెమిల,బికుమల్ల గ్రామపంచాయతీలను మండల అభివృద్ధి అధికారిణి పి.సునీత మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాలలోని నర్సరీలను, శ్మశానవాటికలను, పల్లెప్రకృతివనాలను సందర్శించారు. అనంతరం పెదనెమిల పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీరాములు,మాజీ సర్పంచ్ మరాటి రామస్వామి, పంచాయతీ కార్యదర్శి వినోద, ఇన్‌చార్జి హెచ్ఎం హరికృష్ణ,వెంకయ్య, ఉమారాణి,ఎఫ్ఏ కళ్యాణి, వనసేవక్ వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది గడ్డం వెంకన్న,వెంపటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 27న సూర్యాపేట జిల్లాకేంద్రంలో జరిగే మాదిగ ఉప కులాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్‌మాదిగ కోరారు.మంగళవారం మండలపరిధిలోని ద్వారకుంట గ్రామంలో జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదలచేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోల్లెపోగు స్వామి, మరియదాసు,అనిల్,మొలుగూరి బ్రహ్మం, మహేష్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



'ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది'

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రపంచంలోని వృత్తులన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని వెంపటి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ అన్నారు.మంగళవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మేరకు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలుగా ఇండ్ల సృజన,మండల విద్యాధికారిగా రమణబోయిన ప్రావస్థ, తహసీల్దార్‌గా గౌడిచర్ల ప్రణతి, జిల్లా విద్యాధికారిగా రేగటి ఉషశ్రీ,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా భావన,కలెక్టర్‌గా గౌడిచెర్ల ఆరాధ్య,డిప్యూటీ కలెక్టర్‌గా గుగులోత్ జ్ఞానేశ్వరి,విద్యాశాఖ మంత్రిగా జక్కి సహరిశ్రీ,ముఖ్యమంత్రిగా గుండ్ల అక్షిత్‌గౌడ్ పాత్రను పోషించారు.అనంతరం ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భీమనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు, రమాదేవి,మంజుల తదితరులు పాల్గొన్నారు.

పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆలయ ప్రాంగణంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలొ దేవాలయ చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్,బైరబోయిన సైదులు,బైరబోయిన మహారాజు,జెర్రిపోతుల సోమయ్య, చెనగానిరమేశ్, శ్రీనివాస్, కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాస్‌రెడ్డి, ఆలయఅర్చకులు అర్వపల్లి రాంబాబు,పవన్ పాల్గొన్నారు.



త్రికూటేశ్వర ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా సుధీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన ప్రఖ్యాత త్రికూటేశ్వర ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా సంకరమద్ది సుధీర్‌రెడ్డిని గ్రామస్తులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా సంకరమద్ది దామోదర్‌రెడ్డి, సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, రేఖ ఇంద్రయ్య, సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా కొండ జానకిరాములుగౌడ్, నారాయణ కృష్ణారెడ్డి, రాయిలి శ్రీను, ఉపాధ్యక్షులుగా ఒగ్గుదేవయ్య, సంకరమద్ది పుల్లారెడ్డి, పోగుల జానయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏపూరి నగేష్, కోశాధికారిగా ఎద్దుల రాంరెడ్డి, సహాయ కార్యదర్శులుగా నంద్యాల హరీష్‌రెడ్డి, కుర్రి శీను, కందుకూరి నరేష్, మీసాల నాగయ్యలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను విజయవంతం చేసేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు సహకరించాలని కోరారు. అందరి సహకారంతో జాతరను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిలుకూరు తహసీల్దార్‌గా ధృవకుమార్

నవతెలంగాణ-చిలుకూరు

చిలుకూరు తహసీల్దార్‌గా ధృవకుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలఅభివృద్ధికి ప్రతిఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.లబ్దిదారుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐ సీతయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | ఫిబ్రవరి 21, 2024 | www.navatelangana.com

ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు అభినందనలు

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సెజ్జ్యం సైదులుని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున ఎక్సైజ్ ఆఫీసులో కలిసి శాలువతో సత్కరించి మంగళవారం అభినందనలు తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగానీ జయరాములు, జిల్లా నాయకులు సంఘం నాయకులు నూతన ఎక్సైజ్ సూపరిండెంట్‌ని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పెండింగ్ ఎక్స్‌గ్రేషియా, నూతన కార్డులను మంజూరు చేయాలన్నారు. దానికి వారు సానుకూలంగా స్పందింనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య. రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కోల వెంకటేష్, పాండాల మైసయ్య మచ్చ నరసింహ, కొండా అశోక్, పల్సము స్వామి పాల్గొన్నారు.

ధ్వజస్తంభ భూమి పూజలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండల పరిధిలోని గోలనుకొండ గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ భూమీ పూజ సోమవారం రాత్రి నిర్వహించగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు బీర్ల ఐలయ్య టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డిలకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రాబోయే ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే అధికారులను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన ఇంటర్మీడియట్, విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులతో రాబోయే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు తీసుకోవాల్సిన చర్యలను, బాధ్యతలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 28 నుండి మార్చి 16వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబడుతున్నందున జిల్లాలో 30 పరీక్షా కేంద్రాల ద్వారా మెదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 12,559 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 2వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించబడతాయని మొత్తం 51 పరీక్షా కేంద్రాల ద్వారా 9,402 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులు సమన్వయంతో ఉండాలని, పరీక్షా కేంద్రాలలో తగినంత ఫర్నీచర్, సిసి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఆర్.టి.సి. బస్సులు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను పరీక్షా సమయం కంటే ముందుగానే తీసుకువచ్చేలా ప్లాన్ చేసుకోవాలని, బస్సుల ఫిట్నెస్ చెక్ చేసుకోవలని, రవాణా సదుపాయం లేని ప్రాంతాలలో విద్యార్థులను తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలను పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని తెలిపారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను క్లోజ్డ్ వెహికిల్లో తరలించే విధంగా విద్యాశాఖ, తపాల శాఖ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తామని, పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలులో వుంటుందని, పరీక్షా సమయంలో జీరాక్సు కేంద్రాలు మూసివేసేలా చర్యలు తీసుకుంటామని, నిబంధనల అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



తోట మల్లయ్యకు గొంగిడి దంపతుల పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆలేరు పట్టణంలో ఒక పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న పట్టణానికి చెందిన తోట మల్లయ్య ఇటీవల అనారోగ్యంకు గురై బైపాస్ సర్జరీ కావడంతో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ మాజీ డాక్టర్ పత్తి వెంకటేష్, జూకంటి శంకరయ్య, సంపత్ పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజారోహణ

నవతెలంగాణ యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయం పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజున ధ్వజరోహణము కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో నిత్య ఆరాధన అనంతరం పారాయణుకులతో వేద పారాయణలు మూలమంత్ర మూర్తి మంత్ర జపాలు అనుష్టానంతో చేపట్టారు. సాయంత్రం బేరిపూజ దేవత ఆహ్వానం కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో దేవస్థానం ఈవో రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త నరసింహా మూర్తి, ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

150 ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం శ్రీరామలింగేశ్వర శివాలయం అత్యం పురాతనమైన విశిష్టత గలదని, ఆలయానికి 150 ఏళ్ల చరిత్ర ఉందని ఎర్రం సురేష్ కుమార్ ధీరజ్ కుమార్ అన్నారు. ఆలయం పునర్ ప్రతిష్ట సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వాహకులు నరసింహారావుతో కలిసి వారు మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి పురప్రముఖులు సాయం అందించాలన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అయితే వెంకటేష్, రిపోర్టర్ యేలుగల కుమారస్వామిలకు మరికొంతమంది సభ్యులకు శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బజూరి రవీందర్, పూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక గంజ్ హైస్కూల్లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల(1980-81) ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాడు విద్యను అభ్యసించిన విద్యార్థులు, బోధించిన ఉపాధ్యాయుల సమక్షంలో వారి యొక్క మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంజి స్కూల్ విద్యార్థులకు వందేమాతరం ఫౌండర్ మాధవ రెడ్డి కి మోటివేషన్ నిర్వహించారు. వైఎల్ ఎన్ఎస్ఎస్ ఫంక్షన్ హాలుయందు విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణమాచారికి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ చైర్మన్ మందాడి వెంకటరెడ్డి, వెంకటేష్, లక్ష్మయ్య, రాజా, అంజన్ శ్రీ, కొండల్ రెడ్డి, రేణుక, మాధవి, ఉమా పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



లారీని వెనుక నుండి ఓ కారు ఢీకొట్టడంత కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు చిన్నపిల్లలు, నలుగురు పెద్దవాళ్ళులకు తీవ్ర గాయాలైన ఘటన చౌటుప్పల్ మండల ఎ రి ది. ల ని దండుమల్కాపురం గ్రామం బోర్రెలగూడెం స్టేజి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి 2:30 గంటల సమయంలో సిమెంట్ లోడుతో హైదరాబాద్ వెళుతున్న AP07 TM 3289 గల లారీని అతివేగంగా దూసుకొచ్చిన TS 08 HC 8727 నెంబర్ గల కియా కారు వెనుకనుండి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారు మహేందర్(35)డ్రైవర్, దివ్య(34), నరేష్(35), మౌనిక, భార్గవ్‌రావు(6), నికేత(3) గుర్తించి కేసు నమోదు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.అశోక్ రెడ్డి తెలిపారు.

భాషానైపుణ్యం పోటీల్లో కొలనుపాక విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండల పరిధిలోని కొలనుపాక గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్పెల్ విజార్డ్, ఆంగ్ల భాషా నైపుణ్య డ్రామా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రామచంద్రయ్య మంగళవారం తెలిపారు. నల్లగొండలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వి.రక్షిత, ఎన్.దీపిక, ఎన్.రుచిత, డి.సాహితి మరియు టి.శ్రావణిలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డ్రామా పోటీల్లో మొదటి బహుమతిని అందుకున్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు హసీనా బేగం, స్వరూపరాణి, ఎస్ ఎం సి చైర్మన్ రాజబోయిన కొండల్, ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వార విదేశీ విశ్వవిద్యాలయాలలో పీజీ, పీహెచ్‌డి ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్) విద్యార్థుల కొరకు (ఫాల్ సీజన్-23) 01.08.2023 నుండి 31.12.2023 వరకు విశ్వ విద్యాలయాలలో ప్రవేశం తీసుకొని ఉన్న విద్యార్థులు, వారి కుటుంబ ఆదాయం ఐదు లక్షల రూపాయలలోపు గలవారు అర్హులు. వీరినుండి దరఖాస్తులు కోరబడుచున్నవని బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనంతో పాటు విమానం ప్రయాణం ఖర్చులకు రూ.60 వేలు ఇస్తారు. పైన పేర్కొనబడిన కోర్సులకు వెబ్సైటు www.telanganaepass.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది: 20-03-2024 సాయంత్రం 5.00 గంటల లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెం. F-16, మొదటి అంతస్తు, కలెక్టర్ కార్యాలయము, రాయగిరి, భువనగిరి 9505640004 ను సంప్రదించాలని కోరారు.

బీఆర్ఎస్ పాలనలో అంతా దోపిడీ

- టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్



నవతెలంగాణ-చౌటుప్పల్

బీఆర్ఎస్ పది సంవత్సరాల దొరల పాలనలో అంతా దోపిడీ జరిగిందని టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి అయిలయ్యయాదవ్ అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో ప్రస్తుత రాజకీయాల మీద టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను నమ్మి పది సంవత్సరాలు రాష్ట్రం అప్పజెప్పితే ప్రజా సంపదను కొల్లగొట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు మొత్తం లూటీ చేశారని ఆరోపించారు. దళితబంధు, గొర్రెల పంపిణీ, సీఎం రిలీఫ్ ఫండ్, గిరిజన, బీసీ సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడి నిధులను స్వాహాచేశారన్నారు. ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి భూములను కొల్లగొట్టి దగా చేసి లక్షల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ఏపీకి వెళ్లి కృష్ణా జలాల వివాదం పేరుతో సెంటిమెంట్లు రెచ్చగొట్టి ఏపీలో రాబోయే సాధారణ ఎన్నికల్లో వైసీపీ జగన్‌కు మేలు చేసేందుకు కేసీఆర్ డ్రామాలను ప్రజలు గ్రహించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల నుండి విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల పట్ల ప్రజలలో చులకన భావం ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి, టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి సిలివేరు నర్సింహా, నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎమ్‌డి.వహీద్, తడక కోటేశ్వర్, సుంకరి జంగయ్యగౌడ్, పబ్బతి గోపాల్, గుర్రం నర్సింహా, చిన్నం కృష్ణ పాల్గొన్నారు.

నేడు మండల కేంద్రాల్లో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సందర్శన

నవతెలంగాణ-భువనగిరి

విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి ఫిబ్రవరి 21న జిల్లాలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరిమండలాలను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సందర్శించినట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మిర్యాల దామోదర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు బొమ్మలరామారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు తుర్కపల్లి మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు యాదగిరిగుట్ట సాయంత్రం ఐదు నుండి 6 గంటల వరకు భువనగిరిలో అందుబాటులో ఉంటారని తెలిపారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుల నుండి వినతి పత్రాలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం మండల పరిషత్ జిల్లా పరిషత్, ఏయిడేడ్, కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలల, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థి సంఘాలు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేయవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభోపేతంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షబంధనం, అగ్ని ప్రతిష్టాపన, ద్వాజారోహణ, చతుర్వేద స్వస్తి తీర్థ ప్రసాద ఘోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 21న స్వామి వారికి రుద్రాభిషేకం, మంగళ స్నానాలు, విశేష అలంకరణ, ఎదురుకోలోత్సవం, మూల మంత్రము, హెూమం కార్యక్రమాల అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అనంతరం ఏళ్ల రాజశేఖర్ రెడ్డి బోడే శ్రీనివాసరెడ్డి పల్లె మల్లికార్జునరెడ్డి పాండు యాదవ్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 22న పరివార దేవతల మూల మంత్ర హెూమాలు, చండీ హెూమం, రుద్ర హెూమం, మహా పూర్ణాహుతి హారతి ఉంటాయని తెలిపారు. ఈ మహెూత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఆయన వెంట ఏళ్ల రాజశేఖర్ రెడ్డి, ఏళ్ల నాగమణి ఉన్నారు.

పెసరు లింగారెడ్డికి ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు సంవత్సరాలుగా ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తించిన పెసరు లింగారెడ్డికి మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయ బృందము ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ మధ్యనే సెక్టోరియల్ ఆఫీసర్‌గా జిల్లా కేంద్రంలో డీఈవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పెసరు లింగారెడ్డికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుగుల రాజు, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం రమేష్, ఉపాధ్యాయులు ఎన్. స్వామి, హరిప్రసాద్, ఆశాలత, వనజ, వెంకటేశం, పిఈటి కోటేశ్వరరావు , రికార్డు అసిస్టెంట్ ఎండి గౌస్ పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగిభాస్కర్ పాల్గొన్నారు.

దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగులయ్య

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి మొగులయ్య బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం నియామక ఉత్తర్వులను ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ జారీ చేశారు. నకిరేకంటి మొగులయ్య సుదీర్ఘ కాలంగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బంగారు శృతి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివి శ్యాంసుందర్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి లకు ఆయన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణ గౌడ్, ఎస్ కే వై సీ జిల్లా సలహా కమిటీ సభ్యులు దావునూరి అజయ్, మండల ఉపాధ్యక్షులు శానకొండ మల్లికార్జున్, పార్టీ పట్టణ కార్యదర్శి బట్టే రమేష్ ఉన్నారు.

కోర్టులకు సొంతభవనాలు నిర్మించాలి

- ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం, చౌటుప్పల్, ఆలేరు, రామన్నపేట, కోర్టు సముదాయాలకు సొంత భవనాన్ని వెంటనే నిర్మించాలని ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తడక మోహన్‌లు కోరారు. చౌటుప్పల్‌లో ఐలు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పెరుగుతున్న క్రైమ్ రేట్ ప్రకారం ఉన్న భవనాలు సరిపోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. మార్చిలో జరగబోయే బార్ అసోసియేషన్ ఎన్నికలలో అడ్వకేట్ల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. జిల్లాలోని కోర్టులలో సరిపడా సిబ్బందిని భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా కమిటీ సభ్యులు జెల్లా రమేష్, ఎండి ఖయ్యూం, అవ్వారు చేతన్ పాల్గొన్నారు.

తాడి కార్పొరేషన్ చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన పరకాల స్వామి గౌడ్ తాటి చెట్టు ఎక్కుతూ ఇటీవల మోకుజారి కింద పడడంతో వారికి వైద్య ఖర్చుల నిమిత్తం తాడి కార్పొరేషన్ నుండి మంజూరైన రూ.15 వేల చెక్కును బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, వలిగొండ మండల కోశాధికారి పలుసం స్వామి, గ్రామ నాయకులు పరకాల వెంకటేశం గుండు శేఖర్, పరకాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

'నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలని ముదిరాజ్ మహాసభ యువజన సంఘం జిల్లా నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముదిరాజ్‌లు శక్తివంచన లేకుండా కృషి చేశారని ఆయన అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిపోయారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్‌లను రాజకీయంగా అనగదొక్కిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముదిరాజ్‌లపై ఎంతో విశ్వాసం ఉందని, ముదిరాజ్‌లకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తారని విశ్వసిస్తున్నామని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ తెలిపారు.

22న పంతంగిలో కందాల రంగారెడ్డి వర్ధంతి మహాసభ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కందాల రంగారెడ్డి వర్ధంతి మహాసభను ఈనెల 22 గురువారం రోజున పంతంగి, చౌటుప్పల్ గ్రామాలలో జరుగుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు తెలిపారు. కామ్రేడ్ కందాల రంగారెడ్డి వర్ధంతి మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జాంగీర్ హాజరవుతున్నారని గంగాదేవి సైదులు తెలిపారు.

స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి



బోనగిరి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల బ్రాహ్మణవాడలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించుకున్నారు. విద్యార్థులు మండల విద్యాధికారిగా ఎస్కే ఆయన్ ప్రధాన ఉపాధ్యాయులుగా రేవంత్ రెడ్డి తో పాటు 12 మంది విద్యార్థులు, వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం వారిని ప్రధాన ఉపాధ్యాయులు సునావత్ చందులాల్ చిన్నారులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇఫ్రాత్, విజయశ్రీ, ప్రభ, మీరజ్, ఫాతిమా, సఫర పాల్గొన్నారు.

చెట్లు అక్రమంగా నరికివేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కాల్వపల్లి గ్రామ పరిధిలోని ఐబి కుంటలలో చెట్లను అక్రమంగా నరికి వేసినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. మంగళవారం సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 10 లారీలకు పైగా చెట్ల నరికివేత కట్టెలు సరఫరాకు సిద్ధంగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారితో ఫోన్లో మాట్లాడగా సరిగా స్పందించలేదని తెలిపారు.

గౌస్‌నగర్‌లో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మండలంలోని గౌస్ నగర్ ప్రాథమిక కోన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. జిల్లా విద్యాశాఖ అధికారి హర్షవర్ధన్, మండల విద్యాశాఖ అధికారిగా కిరణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శ్రీవిద్యలు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు బోధన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితాదేవి, ఉపాధ్యాయులు లింగారెడ్డి, విజయలక్ష్మి, అంజన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

దేవాలయ కమిటీ చైర్మెన్‌గా భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులుగా కొంతం భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా గునుగంటి శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులుగా చెన్నోజు రాఘవేంద్ర చారి, పిసాటి దామోదర్ రెడ్డి, జంగం నవీన్, బద్రి రామలింగం కోశాధికారిగా కొంత శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శులుగా జక్కలి శ్రీశైలం యాదవ్, ఊదరి శ్రీనివాస్, జువ్వి నరసింహ, పగిల్ల కిరణ్‌కుమార్‌రెడ్డి కార్యవర్గ సభ్యులుగా పగిల్ల శశిరేఖ, వల్లబోతు యాదయ్య, ఊదరి శంకర్, ఊదరి రవి దాకోజు సతీష్, సుర్కంటి సునీల్, అంబాల రాములు, జక్కులి మహేందర్, ఐతరాజు రవీందర్,కొంతం వెంకట్ రెడ్డి లను ఎన్నుకున్నామని కమిటీ అధ్యక్షులు కొంతం భాస్కర్ రెడ్డి తెలిపారు.

పున:ప్రారంభమైన ఆధార్ సేవలు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-మర్రిగూడ



మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ సాంకేతిక కారణాల వలన గత మూడు నెలలుగా మూతపడి ఆదార్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.గత ఆదివారం నవతెలంగాణ దినపత్రికలో వెలువడిన "ఆధార్ సెంటర్ కు ఎప్పుడు చూసినా తాళం"అనే కథనానికి స్పందించిన అధికారులు మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలను పునః ప్రారంభించారు.మండల ప్రజలు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు.

పొడిశెట్టి లక్ష్మయ్య మృతిపట్లసంతాపం

నవతెలంగాణ- నకిరేకల్



మండలంలోని మండలాపురం గ్రామానికి చెందిన పొడి శెట్టి లక్ష్మయ్య గుండె పోటుతో మృతి చెందారు. మంగళవారం ఆయన మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రకృతి వనరులు, భూగర్భ జలాలను పరిరక్షించు కోవలసిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ హన్మంతు కే.జెండగే అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన భూగర్భజలాల వినియోగం, నియంత్రణ, నిర్వహణపై పారిశ్రామిక, వాణిజ్య వేత్తల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాల్టా చట్టం పరిధులు భూగర్భ జలాల వినియోగానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి కనుక ప్రభుత్వ విధి విధానాలను అనుసరిస్తూ ఎంత మేరకు భూగర్భ జలాలను వినియోగించుకున్నారో అంత పరిమాణంలో వర్షపు నీటిని కృత్రిమ పద్ధతిలో సాంకేతిక విధానం రీచార్జ్ చేసుకోవాలని సూచించారు. గడిచిన కొన్ని సంవత్సరాలు మంచి వర్షాలు కురియడం వలన భువనగిరి జిల్లాలో లభ్యత సంతృప్తి కరంగా ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరం ఇప్పటికే 4శాతం వర్షాపాతం లోటుగా కురియడం వలన చెరువులు కుంటల్లో నీటి నిల్వలు తగ్గిపోయి భూగర్భ జలాల నిల్వలు కూడా తగ్గిపోతున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భజలాల మట్టం గత ఏడాదితో పోలిస్తే సరాసరి 2.38 మీటర్ల నీటి మట్టం క్రిందకు పడిపోయిందని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి మాట్లాడుతూ. మున్సిపాలిటీ పరిధిలో బోరు బావి త్రవ్వుకొనుటకు సంబంధిత అధికారి నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలని, రీచార్జ్ కట్టడాలను తప్పనిసరి చేస్తూ రీచార్జ్ కట్టడాలను నిర్మించుకున్న తరువాత వసూలు చేసిన రుసుములు తిరిగి గృహ యజమానికి చెల్లించాలని సూచించారు. దీని వలన వర్షాకాలంలో వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా రీచార్జ్ చేయడం ద్వారా రాబోవు రోజుల్లో భూగర్భ జిల్లాల నిల్వలు పెంచుకోవచ్చునని సూచించారు. త్రవ్వుకున్న బోరు బావిని కూడా మున్సిపాలిటీ పరిధిగల టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద విధిగా ఫారం-2 లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఇలా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి బోరు బావి ద్వారా ఎంత మేరకు భూగర్భజలాలు తోడుతున్నారో లెక్కలు కట్టి భూగర్భ జలాల నిల్వలు తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతి కుమార్, డిప్యూటి డైరెక్టర్ భూగర్భజలశాఖ జిల్లాలోని భూగర్భజలాల లభ్యత స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి జనరల్ మేనేజర్, ఇండస్ట్రీస్ శాఖ, స్వాతిశ్రీ, హైడ్రోజియాలజిస్ట్, టి మ్యాథ్యూస్, అసిస్టెంట్ జియో ఫిజిసిస్ట్, సబితా బేగం, పిసిబి అధికారి, స్వప్న టిఎస్ఐఐసి అధికారి మున్సిపల్ కమీషనర్ మరియు హింద్ వేర్, బాంబినో, జియోఫాస్ట్, ఏ జి ఐ గ్లాస్ ఫ్యాక్టరీ, వల్లభ, హజెలో తదితర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుండి హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు

- మతసామరస్యానికి ప్రతీక హజరత్ అబ్బాస్ దర్గా

నవతెలంగాణ -చింతపల్లి



జిల్లాలో రెండో జాన్ పహాడ్ దర్గా గా పేరుందిన చింతపల్లి మండలంలోని పీకే మల్లేపల్లి గ్రామంలో ఉన్న హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ దర్గా మతసామరస్యానికి ప్రతీక ఈ యొక్క దర్గా ప్రత్యేకత. హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉత్సవాలు ఈనెల 21 నుండి 23 వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహింపబడతాయి. ఈ యొక్క దర్గా ప్రక్కనే గుట్టపైన శ్రీగిరి మక్కా మహేశ్వర స్వామి ఆలయం కూడా నిర్మింపబడి ఉన్నది. ఉత్సవాలు గత 55 సంవత్సరాల నుండి ఘనంగా నిర్వహించబడుతున్నాయి. యొక్క దర్గా హిందూ ముస్లిం ఐక్యతగా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు నల్గొండ జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి మరియు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బుధవారం అర్ధరాత్రి 11 గంటలకు దర్గా ముస్తావని చాంద్ పాషా గృహం నుండి గంధం వంటపై భక్తజన సందోహంతో ఊరేగింపుగా వచ్చి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువారం గుట్టపై ఉన్న శ్రీగిరి మహేశ్వర స్వామి కళ్యాణము మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.చివరి రోజు చిరాకులు దీపారాధన కందూర్లు మొక్కుబళ్ళు చెల్లిస్తారు. దర్గాను దర్శించుకున్న వారికి ప్రత్యేక కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. గత 60 సంవత్సరాల క్రితం దర్గా ముస్తావలి జనాబ్ మమ్మద్ లతీఫ్ సాఫ్ కలలోకి వచ్చి దేవుడు తన దర్గాలోని మహిమలను చూపించారని కథలుగా చెప్పుకుంటారు. లతీఫ్ సాఫ్ మొదటగా గులాబీ పువ్వులను లడ్డులుగా మార్చే వాడని, నీటితో దీపాలు వెలిగించే వారిని, ఎవరికైనా ఇలాంటి దిష్టి దోషమున్న ఎదుటివారి ముఖం చూడకుండా వారి యొక్క స్థితిగతులను వివరించే వారిని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ యొక్క దర్గాకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం లేకపోయినా భక్తుల నుండి సేకరించిన విరాళాలు మాత్రమే ఆలయాలకు దర్గాకు ఉపయోగిస్తారని తెలిపారు. ఈ దర్గాకు ఆంధ్ర నుండి కాకుండా తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్,ఐపీఎస్, లు పలువురు మంత్రులు కూడా దర్గాని సందర్శిస్తారు. హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉత్సవాలకు నల్గొండ జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రం నుండి గుత్తా సుఖేందర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కుందూరు జానారెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మరియు ప్రముఖులు వస్తారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, టెన్త్ లో మంచినీటి సౌకర్యం గుట్టపై అన్ని సౌకర్యాలు ఉన్నాయని కమిటీ చైర్మన్ రమేష్ రాజా, సయ్యద్ భాషా, యూసుఫ్ తెలిపారు.

పటిష్టమైన బందోబస్తు

పలు జిల్లాల నుండి రాష్ట్రాల నుండి ప్రముఖులు మంత్రులు ఎమ్మెల్యేలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తామని ఎస్సై బి.యాదయ్య తెలిపారు.



వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి జానారెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర

నల్గొండ జిల్లా జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం చాలకుర్తి గ్రామంలో రోడ్డు సుద్దర్వానపల్లె రోడ్డు నందు ఉన్న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 336 ఆరాధనఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామీ వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణం మహోత్సవానికి. మండలం నుంచి వందల సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని కనులరా వీక్షించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఉత్సవాలకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,మాజీ జెడ్ పి వైస్‌చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డిపాల్గొని కల్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి రమావత్ శంకర నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుతుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు పగడాల నాగరాజు,ఉంగరాలు శ్రీనివాస్,బై కానీ లక్ష్మయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలతో డెక్కన్ సిమెంట్ యజమాన్యంపై కేసు నమోదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జారీ చేసిన ఆదేశాలతో భవానిపురంలోని డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎండి బంగారు రాజు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావుతో పాటు మరో తొమ్మిది మందిపై పాలకీడు పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద క్రైమ్ నెంబర్ 28/2024 ద్వారా కేసు నమోదు చేసినట్లు బాధితుల తరపున న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు వివరాల్లోకెళ్తే... పాలకీడు మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన కల్లేటి వెంకయ్యకు అప్పటి ప్రభుత్వం 1975లో రావిపాడు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 31/7 31/18 నందు జీవనోపాధి కోసం ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది.ఆ భూమిని సాగు చేసుకుంటూ అతని కుటుంబ సభ్యులు జీవనోపాధి పొందుతున్నారు. సమీపంలోని డెక్కన్ సిమెంట్ యాజమాన్యం ఫ్యాక్టరీ విస్తరింపజేయుటకు ఈ భూమి అనుకూలంగా ఉన్నందున ఎలాగైనా ఆ భూమిని కాజేయాలని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అట్టి భూమిని ప్రభుత్వానికి స్వాధీనపరుస్తున్నట్లు భూమితో సంబంధం లేని వ్యక్తితో దరఖాస్తు తీసుకొని అట్టి భూమిని డెక్కన్ ఫ్యాక్టరీకి కేటాయిస్తున్నట్లు రికార్డులు తయారు చేశారు.ఆ భూమి కల్లేటి వెంకయ్య వారసుల స్వాధీనంలో నేటికీ ఉంది ఆ భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకోవడానికి ఫ్యాక్టరీ వారు ప్రయత్నాలు చేస్తుండగా కల్లేటి వెంకయ్య వారసుడు కల్లేటి పెద్దసైదులు, చిన్న సైదులు, గడగంట్ల సైదమ్మనీలం గురువమ్మ, లక్ష్మి అను వారసులు పాలకవీడు పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టగా పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో సూర్యాపేట ఎస్పీకి,కోదాడ డీఎస్పీకి, హుజూర్‌నగర్ సీఐకి రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదులు పంపారు.అయినా డెక్కన్ సిమెంట్ యజమాన్యంపై కేసు నమోదు చేయలేదు.చివరికి కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు పాలకవీడు పోలీస్‌స్టేషన్‌లో డెక్కన్ ఫ్యాక్టరీ యజమాన్యంపై కేసు నమోదు చేశారు.



టాలెంట్ టెస్టులతో విద్యార్థులకు జ్ఞాన సంపద

నవతెలంగాణ-భువనగిరి రూరల్

సైన్స్ టాలెంట్ టెస్టులతో విద్యార్థులకు జ్ఞాన సంపద పెరుగుతుందని భువనగిరి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాస్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్ట్ స్థానిక భువనగిరి పెన్షనర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతిక రసాయన, జీవశాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్ టెస్టులతో విద్యార్థుల శాస్త్రీయ దృక్పత్వాన్ని అవగాహన పెంచడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. దేశానికి భవిష్యత్తులో సైంటిస్టులు అత్యవసరమని తెలిపారు. ఎనిమిదో తొమ్మిదో తరగతి విద్యార్థులు టెస్టుల్లో గెలుపొందగా, హుమతులు అందజేశారు. సిహెచ్ శివ, ఏ క్రాంతి కుమార్, పి శ్రావ్య, ఎన్ శ్రావణి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కుమార్, భౌతిక రసాయన శాస్త్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రాజశేఖర్, భౌతిక రసాయన శాస్త్రం ఫోరం జిల్లా అధ్యక్షుడు బుస రమేష్, కాటూరి సత్యనారాయణ, ఎన్ వెంకటేశ్వర్లు ఏ రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఉచ్ఛతర్ శిక్ష అభియాన్ ప్రారంభోత్సవంలో విశ్వవిద్యాలయ అధికారులు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి



దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు అదనాతన సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా ఆర్థిక దన్నును అందించే ఉచ్ఛతర్ శిక్ష అభియాన్ పథకం. ప్రారంభోత్సవంలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆన్లైన్ కార్యక్రమంలో అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగాన్ని విద్యార్థులు ఆలకించారు.. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో మరీ ముఖ్యంగా మహిళల యొక్క ఆర్థిక స్థితిగతులను సామాజిక హోదాను మెరుగుపరచడం విద్య ద్వారా మాత్రమే సాధ్యమని, విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ విద్య శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యులు బోయపల్లి కృష్ణారెడ్డి, డా శ్రీలక్ష్మి , డా సురేష్ రెడ్డి, డా ప్రశాంతి, మిరియాల రమేష్ , డా దోమల రమేష్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

'పీఏసీఎస్ చైర్మెన్‌పై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండలంలోని జూలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో చైర్మన్, సీఈఓలు అవినీతికి పాల్పడ్డారంటూ వారిపై సమగ్ర విచారణ చేపట్టాలని సంఘ మాజీ డైరెక్టర్లు బొబ్బల బాలకృష్ణారెడ్డి, గట్టు రామ్ రెడ్డి, పాటి బుచ్చిరెడ్డి, వాకిట మల్లారెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం డిసిఓ ప్రవీణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. జూలూరు సొసైటీలో రూ.44 లక్షల మేర అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఎరువులు అమ్మకాలు ధాన్యం కొనుగోళ్లపై వచ్చే కమీషన్లను గుట్టు చప్పుడు కాకుండా కాజేస్తున్న వారిపై సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఈ విషయమై పలుసార్లు ప్రజా ప్రతినిధులు అధికారులకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. వినతిని అందజేసిన వారిలో మాజీ డైరెక్టర్లు ఫకీరు జంగారెడ్డి, ఉడతల జంగయ్య, భారతమ్మ పొన్నయ్య ఉన్నారు.

బీసీ కులగణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం పట్ల హుజూర్‌నగర్ పట్టణంలోని బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం టౌన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలేసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు విన్నపం పోరాటం స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి,బొడ్డు గోవిందరావు మాట్లాడారు.బీసీ కులగణన చేయడం వలన బీసీలు ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం అవుతారఆనరు.ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు అందడమే కాకుండా బీసీ కులాలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు లభించడమే కాకుండా అన్ని విధాలుగానూ మేలుజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీసంఘం నాయకులు పాలకూరిబాబు, చిలుక కిషోర్,గూడెం డి.రామ్మూర్తి, ఎలమంద రవి,కె.క్రాంతికుమార్, మచ్చ సందీప్, రవి, సరస్వతి,లక్ష్మీ, సుధ, శ్రీలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోములభగత్

నవతెలంగాణ -పెద్దవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని నీమానాయక్ తాండ గ్రామానికి చెందిన కిచ్చసాద్ మఠం ప్రధాన అర్చకులు రామావత్ దాన్య నాయక్ ఇటీవల కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. మంగళవారం వారి నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్,శివాజి నాయక్, శ్రీకర్ నాయక్, ఆంగోతు గోపి నాయక్, లక్ష్మణ్ నాయక్, ముని నాయక్, రామావత్ నిరంజన్,లక్ష్మణ్ నాయక్, నగేష్ రావు,రమేష్, గోపి నాయక్, సేవ్య నాయక్, బాలు నాయక్, రంగా తదితరులు పాల్గొన్నారు.

కర్పూర్‌ఠాగూర్‌కు భారతరత్న రావడం పట్ల హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కర్పూర్‌ఠాకూర్ కుభారతరత్న రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు సుతారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కర్పూర్ ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కంచరకుంట్ల లలిత,సురభి, భారతి, మాజీ సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు, అద్దంకి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పిల్లుట్ల రవి ,బెజవాడ వెంకటేశ్వర్లు,రాయచు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ- చిట్యాల టౌన్

మండలంలోని వనిపాకల గ్రామంలో పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ మండల నాయకులు ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించడం జరిగింది. గ్రామానికి చెందిన రైతు మేడి రామలింగయ్య తనకున్న మూడు ఎకరాల భూమిలో ఆరు లక్షల ఖర్చుపెట్టి మూడు బోర్లు వేసినప్పటికీ అర్థ ఎకరం కూడా వరి పంట పండే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. వనిపాకల గ్రామంలో భూగర్భ జలాలు బాగా అడుగంటి పోవడం వల్ల రైతులు వేసిన పంటలు ఎండిపోవడం జరుగుతుందనిపేర్కొన్నారు. గ్రామంలో పంటలు ఎండిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కార్యదర్శి ఎండి. అక్బర్, ఏఐ వైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే షరీఫ్, సిపిఐ మండల నాయకులు మేకల. బిక్షం, గుండాల సత్తయ్య పాల్గొన్నారు.

ప్రమీల పేరును ప్రకటించడం విడ్డూరం

నవతెలంగాణ-మునగాల



మునగాల జెడ్పీటీసీగా నల్లపాటి ప్రమీల ఎన్నిక చెల్లదంటూ ఇటీవల కోర్టు తీర్పు వెలువరించినప్పటికి బరాఖత్‌గూడెం దేవస్థానం కమిటీ ఆమె పేరు కరపత్రంలో ప్రటించడం విడ్డూరంగా వుందని కోర్టులో జెడ్పీటీసీగా గెలుపొందిన దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్‌రెడ్డి అన్నారు.మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం బరాఖత్‌గూడెం కమిటీ వారు స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ కరపత్రంలో నల్లపాటి ప్రమీల శ్రీనివాస్‌ను జెడ్పీటీసీగా ప్రకటించటం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. 2018లో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో నల్లపాటి ప్రమీల శ్రీనివాసు టీఆర్ఎస్ పక్షాన తప్పుడు పత్రాలను పెట్టి ఎన్నికల్లో గెలుపొందారని గుర్తుచేశారు.సీపీఐఎం పక్షాన పోటీ చేసిన తనకు కాంగ్రెస్ మద్దతు తెలిపిందన్నారు.స్వల్ప తేడాతో ఓటమి పాలైన జ్యోతి. ప్రమీల ఎన్నిక చెల్లదంటూ 2019లో హుజూర్‌నగర్ కోర్టును ఆశ్రయించినట్టు తెలిపారు. అక్రమ ఎన్నికపై కేసు వేయగా నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ గెలుపు చెల్లదని 2024 ఫిబ్రవరి 5న కోర్టు తీర్పునిచ్చిందన్నారు. అయినా బరాకత్‌గూడెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు జెడ్పీటీసీగా కరపత్రంలో వారి పేరును ఎలా వేస్తారని ప్రశ్నించారు.వెంటనే దేవస్థాన కమిటీ వారు కరపత్రంలో వారి పేరును తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తదుపరి జరిగే పరిణామాలకు దేవాలయం కమిటీ వారు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ- దేవరకొండ

సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆర్డిఓ శ్రీరాములు అధికారులకు సూచించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని బంజారా నాయకులు, ఎంపీడీవో లు, తాసిల్దార్లు తో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గిరిజనులకు అవగాహన కల్పించి తెలియజేయాలన్నారు.

ఈ కేవైసీపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-మర్రిగూడ



ఈ- కేవైసీ పై ప్రజలకు అవగాహన కల్పించాలని,డప్పు చాటింపు ద్వారా ప్రజలకు సమాచారాన్ని తెలియజేయాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు.మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.మండల వ్యాప్తంగా 80% శాతం ఈ-కేవైసీ పూర్తయిందని,ఈ-కేవైసీ నమోదుకు ఈనెల 29 చివరి తేదీ కావడంతో 29 లోపు100% ఈ-కేవైసీ పూర్తి చేయాలని సూచించారు.ఈ-పాస్ మిషన్ వివరాలు అడిగి తెలుసుకుని,రేషన్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని ఎలాంటి అవకతవకలు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తాసిల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలు పునః ప్రారంభించబడినవని,సేవలను సద్వినియోగం చేసుకునేందుకు సమాచారాన్ని మండల ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్ ఐ లు బషీర్,పాండు రంగారెడ్డి, కార్యాలయ సిబ్బంది మధు,రమేష్ ఆయా గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓ, డిప్యూటీసీఈఓలను కలిసిన మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం నాయకులు



చివ్వెంల: సూర్యాపేటజెడ్పీ సీఈఓ అప్పారావును, డిప్యూటీ సీఈఓ శిరీషను తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కన్వీనర్ పంతని శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమలో గుయ్యనిప్రసాద్,బాణాలశ్రీనివాస్, వెంకటాచారి, మదన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ చారి, గడ్డం వెంకన్న, విజయకుమారి, లక్ష్మీ,డప్పు మల్లయ్య,రాజేందర్ రెడ్డి,మోహినూద్దీన్, విజయకుమార్, యాదగిరి, బాబురావు, ఖాశీంబాబు, శ్రీనివాస్,దిలీఫ్,నదీమ్,నవీన్, దశరథ మల్లేష్,రామకృష్ణ, పిచ్చయ్య,శిల్పిక, ప్రియాంక,రాధాకుమారి,శోభ మాణికుమార్, వరుణ్, రవి,భాస్కర్‌బాబు, రణధీర్‌రెడ్డి, రాము,నర్సింహారావు,వెంకటేశ్వర్లు,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు కంబాలపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నల్గొండ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్డిఓ శ్రీరాములు మంగళవారం తెలిపారు. నేడు చందంపేట మండలం కొత్త కంబాలపల్లి గ్రామ పాఠశాలలో సమస్యలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పుట్టిన పిల్లలను వదిలివేయడం ,బాల్య వివాహాలు కొనసాగించడం, బాల కార్మికులను పనిలో నియమించుకొనుట, మరియు స్త్రీలపై జరుగుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని వాటి నిర్మూలనకు న్యాయ విజ్ఞాన సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

నకిలీ ఎన్‌ఓసీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ కేంద్ర పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలపై నకిలీ ఎన్‌ఓసి పత్రం సృష్టించి కొంతమంది రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారని కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కట్ట బిక్షం అన్నారు మంగళవారం స్థానిక ఎస్సై ఉప్పు సురేష్ కు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కి 10 శాతం కేటాయించిన భూములను అక్రమాలకు పాల్పడు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడు తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన వినతి పత్రంలో కోరారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ధర్నా

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అల్లి సింధు, నగర కార్యదర్శి నాంపెల్లి మధు, నగర సంయుక్త కార్యదర్శి బండారువేణు, జోనల్ ఇంచార్జీలు శివాజీ, శ్రీ నందిని , కార్యకర్తలు శంకర్ , శివ, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.



10 ఎంపీ సీట్లు గెలవడం ఖాయం

- గోవా సీఎం డా. ప్రమోద్ సావంత్
- భువనగిరి ఖిల్లా సాక్షిగా తెలంగాణ కోసం కోట్లాడినం
- ఈటెల రాజేందర్

నవతెలంగాణ-భువనగిరి

మోడి మరోసారి ప్రధాని కావాలని ప్రజలందరూ సంకల్పించారని, తెలంగాణలో 10 ఎంపీ సీట్లు గెలవడం ఖాయమని గోవా సీఎం డా. ప్రమోద్ సావంత్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బీజేపీ విజయసంకల్పయాత్ర ప్రారంభ సభలో ఆయన హాజరై మాట్లాడారు. 140 కోట్ల భారత ప్రజలు మోదీ మరోసారి ప్రధాని కావాలని నిచ్చయించుకున్నారన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ భువనగిరి ఖిల్లా సాక్షిగా తెలంగాణ కోసం కోట్లాడినం, సాదించుకున్నామన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి ఓట్లు వేస్తే వృధా అన్నారు. దేశమంతా భిన్న సంస్కృతులు, భిన్న ప్రజలు ఉన్నా అందరూ మా మోదీ అని గర్వంగా చెప్పుకుంటున్నారని చెప్పారు. మోదీ వచ్చాక ప్రపంచంలో ఎక్కడ ఉన్నా నేను భారతీయుని అంటే గౌరవం పెరిగిందని గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. అబ్దుల్ కలాం రాష్ట్రపతి హెూదాలో అమెరికా పోతే బూట్లు విప్పి చెక్ చేసి అవమానించారని కానీ ఇప్పుడు అమెరికా ప్రెసిడెంట్ భుజంమీద చేయివేసి మాట్లాడే సత్తా మన మోడీ సంపాదించుకున్నారన్నారు. కరోనా వస్తే మోదీ కన్నీళ్లు పెట్టలేదు ధైర్యం ఇచ్చి కాపాడి ప్రపంచానికి వాక్సిన్ అందించారని చెప్పారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ 5 వ ఆర్థిక శక్తిగా ఎదిగి మూడవ స్థానం తీసుకురావాలి అనేది మోదీ సంకల్పమన్నారు. మన ఎలక్ట్రానిక్ వస్తువులు మనదేశంలోనే ఉత్పత్తి చేసుకునే స్థాయికి ఎదిగినమన్నారు. కుటుంబాన్ని ముందు పెట్టడం వల్లనే జాతిపిత అవుదామనుకున్న కేసీఆర్ 10 ఏళ్లకే ఖతం అయ్యిండన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ హామీలపై ఇప్పుడే విమర్శించను.. కానీ మీ హామీలు అమలు చేయకపోతే వదిలిపెట్టేది లేదన్నారు. సురక్షితంగా.. సుభిక్షంగా.. ఆత్మగౌరవంతో గల్లా ఎగురవేసుకొని బ్రతకాలి అంటే నరేంద్ర మోదీకి ఓటు వేసి గెలిపించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, ప్రకాశ్ రెడ్డి, వర్షిత్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, పడాల శ్రీనివాస్, ఉమా శంకర్, రత్నపురం బలరాం, రత్నపురం శ్రీశైలం, ఉడుత భాస్కర్, జనగాం నరసింహ చారి పాల్గొన్నారు.



అక్రమ కట్టడాల తొలగింపు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డులోని 113,114 సర్వే నెంబర్లలో గత కొంత కాలంగా భూ కబ్జాదారులు కోట్ల విలువైన భూమిని ఆక్రమించాలని విశ్వప్రయత్నాలు చేస్తుండగా స్థానిక చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు గత ఆర్డిఓ జగన్నాధ రావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సర్వే చేసి హద్దులు నిర్ణయించి కడిరాళ్లను నాటించడం జరిగింది.అలా జరిగిన మూడు రోజులకే రాత్రికిరాత్రే భూకబ్జాదారులు కడిరాళ్లను తొలగించి ఆ భూమిని ఆక్రమించాలని ప్రయత్నం చేయగా స్పందించిన చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు అట్టి భూమిలో దీక్ష శిబిరాన్ని వేసి రిలే నిరాహార దీక్షలను చేపట్టారు.ఈ విషయాన్ని పత్రికల ద్వారా,అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్ వరకు తీసుకు వెళ్ళటం జరిగింది.వర్కింగ్ జర్నలిస్టులు వేసిన దీక్ష శిబిరాన్ని కూడా గుట్ట చప్పుడు కాకుండా అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు.ప్రభుత్వ భూమిని కాపాడాలని అనేకమంది కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశారు.అయినా కానీ అధికారుల ఆదేశాలను ధిక్కరించి కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తుండగా ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు చేసిన రిలే నిరాహార దీక్షలు ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన అధికారులు ఆ సర్వే నెంబర్లలోని అక్రమ కట్టడాలను మంగళవారం కూల్చివేయడం జరిగింది.ఇదంతా కూడా జర్నలిస్టులు చేసిన దీక్ష విజయ ఫలితమే.ఇట్టి విజయంలో పాలుపంచు కున్న చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఇకపై ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమిం చిన జర్నలిస్టులు ప్రభుత్వ భూములను కాపాడడానికి సిద్ధంగా ఉంటారని చౌటుప్పల్ జర్నలిస్టులు నిరూపించారు. ప్రభుత్వ భూములను ప్రజా ఉపయోగాల కోసమే ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు.





నడి రోడ్డు మీద ఇలా....వచ్చే వాహనాలెలా!

నవతెలంగాణ చింతపల్లి

రిపేర్ అయిన టిప్పర్ను తొలగించరా సారు.. హైదరాబాద్ నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై మట్టితో వెళుతున్న టిప్పర్ గత రెండు రోజుల నుండి చింతపల్లి మండలంలోని వెంకటేశ్వర నగర్ మాల్ పట్టణ ప్రధాన రహదారిపై మట్టితో కూడిన ట్రిప్పర్ రిపేర్ అవ్వడంతో గత రెండు రోజుల నుండి ఆగిపోవడంతో వచ్చిపోయే వాహనదారులతో ఇబ్బంది కరంగా మారిందని, తోటి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రిపేర్ అయిన టిప్పర్ రోడ్డు మీద ఆగడంతో షాపు లుగా అడ్డంగా ఉండడంతో దుకాణదారులు ఇబ్బందిగా ఉందని, స్థానిక గ్రామపంచాయతీలో రిపోర్ట్ చేసిన పోలీసులు కానీ, సూపర్ యజమాని కానీ ఇంతవరకు స్పందించడం లేదని ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దుకాణదారులు,వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఆరుగురి అరెస్టు

- 620 గ్రాములు గంజాయి పట్టివేత, కారు, రెండు బైకులు స్వాధీనం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ఎక్సైజ్ పోలీసులు జరిపిన దాడిలో వివిధ కూడళ్లలో గంజాయి అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సోమవారం సాయంత్రం సమయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మానాయక్, ఎక్సైజ్ సీఐ ఎం.శంకర్, ఎస్సైలు రామ కృష్ణ, యాదయ్య, గోవర్ధన్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, నాగయ్య, ఉదయ్, రాము, నరేష్ సిబ్బందితో కలిసి పట్టణంలో రైడ్ చేశారు.పోలీసులు ఖమ్మం క్రాస్ రోడ్డు, బొబ్బలమ్మ గుట్ట సమీపంలో, విష్ణురామ థియేటర్ సమీపంలో గంజాయి అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 620 గ్రాముల గంజాయిని, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారిలో కోదాడ పట్టణానికి చెందిన దిగుంట్ల ఉపేందర్,చిన్నపంగుఅభిలాష్, షేక్‌మతిన్, బి.నవీన్‌రెడ్డి, బెల్లంకొండవినయ్, నవీన్ ఉన్నారు.



లేఖానందస్వామి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రముఖ సాహితీవేత్త, రంగస్థలం కళాకారుడు డాక్టర్ లింగనబోయిన లేఖానంద స్వామి అకాల మరణం సాహితీ లోకానికి తీరని లోటని పలువురు కవులు కళాకారులు సంతాపం ప్రకటించారు. గుండెపోటు తో మరణించిన లేఖానంద స్వామి అంత్యక్రియలలో మంగళవారం పలువురు కవులు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ కథకుడుగా పద్య కవిగా నాటక రచయితగా లేఖానంద స్వామి చెరగని ముద్ర వేశారన్నారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ నటుడిగా ఇరు రాష్ట్రాలలో గొప్ప ప్రదర్శనలు ఇచ్చారన్నారు. కవులు డాక్టర్ బెల్లి యాదయ్య, మేరెడ్డి యాదగిరి రెడ్డి, వేముల ఎల్లయ్య, అంబటి వెంకన్న, డాక్టర్ సాగర్ల సత్తయ్య, సిలివేరు లింగమూర్తి, శీలం భద్రయ్య, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రఘువీర్ ప్రతాప్ కోమలి కళాసమితి బాధ్యులు బక్క పిచ్చయ్య, రఘుపతి, భాస్కర్ తదితరులు నివాళులు అర్పించారు.



గృహప్రవేశానికి హాజరైన శాసనమండలి చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీకి చెందినశ్రీగోకులకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్ నూతన గృహప్రవేశానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన వెంట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, సందీప్, ఎండి అబ్బాస్ తదితరులు ఉన్నారు.





'అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలి'

నవతెలంగాణ-చివ్వెంల

అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.ప్రజావాణివెబ్స్ వీసీలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం మరికొద్ది రోజులలో ప్రారంభం కానున్న ఇంటర్, పదవతరగతి పరీక్షల సక్రమ నిర్వహణ, మార్చి 3,4,5వ తేదీలలో జరగనున్న పల్స్‌పోలియో టీకాకరణ సమర్ధ నిర్వహణ నిమిత్తం మంగళవారం జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంయుక్త సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్,ఎంఈఓ గోపాల్‌రావు, ప్రధానోపాధ్యాయురాలుకళారాణి,ఆయుష్ వైద్యాధికారి విజయసారథి, సీహెచ్ఓ యాదగిరి, ఎంపీవో గోపి, సీనియర్‌అసిస్టెంట్ కర్నాకర్‌రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ శిరోమణి, ఏఎన్ఎం భిక్షమమ్మ,పంచాయతీ కార్యదర్శులు కోటిరెడ్డి, రజిని,పోలీస్ సిబ్బంది ఆంజనేయులు, ఉపాధ్యాయులు రాములు తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌షాపుల యజమానులపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు రేషన్‌షాపుల ద్వారా రేషన్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా పట్టణంలో రేషన్ డీలర్లు సిండికేట్‌గా మారి పేదలకు రేషన్ ఇవ్వకుండా బియ్యానికి బదులు డబ్బులిస్తున్నారని, వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక 7 వార్డులో నిర్వహించిన ఆ పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలందరికీ రేషన్ షాపు ద్వారా మనిషికి 6 కేజీల బియ్యం ఇవ్వాల్సి ఉండగా పట్టణంలోని రేషన్ డీలర్లు అందరూ కుమ్మక్కై, పేదలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ బియ్యానికి బదులు పేదలకు కేజీకి రూ.10 చొప్పున నగదు ఇస్తున్నారని విమర్శించారు.ఇదేంటని ప్రశ్నిస్తే నీ దిక్కున్న చోట చెప్పుకోమని డీలర్లు బెదిరిస్తున్నారని విమర్శించారు. జిల్లాకేంద్రంలో రేషన్‌డీలర్లు నిస్సిగ్గుగా బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నా రెవెన్యూ అధికారులు, జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్‌షాపుల్లో నిరంతరం తనిఖీలు చేయాల్సిన రెవెన్యూ అధికారులు డీలర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి సుందరయ్య, కటమ్మ,ధనమ్మ, రాములు,పుల్లయ్య, కవిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌కు మోడల్‌స్కూల్ విద్యార్థిని అర్హత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని మోడల్ స్కూల్, కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పల్సం భవ్య శ్రీ తండ్రి సత్తయ్య 2024 సంవత్సరం జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెయిన్స్ కు అర్హత సాధించిన భవ్యశ్రీని మంగళవారం అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి రాము మాట్లాడుతూ గత సంవత్సరం కూడా మా కళాశాల విద్యార్థులు ఎంసెట్, ఎంబిబిఎస్ ర్యాంకులు సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు.జేఈఈ మెయిన్స్ తో పాటు నీట్, ఎంబీబీఎస్, ఎంసెట్ తదితర పోటీ పరీక్షలతోపాటు ఏఎన్ఎంఎస్ లో కూడా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. అధ్యాపక బృందం కూడా రోజువారి క్లాసులతోపాటు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యే విధంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా భవ్య శ్రీ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ అర్హత సాధించడం చాలా సంతోషంగా ఉందని సహకరించిన అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, అనసూయ ప్రవీణ్ పూర్ణిమ సుస్మిత కనకదుర్గ పృథ్వీరాజ్ రవీందర్ ఒడ్డి పాల్గొన్నారు.



నాలుగు నెలల వేతనాలు చెల్లించండి

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ కార్మికుల కు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు నాలుగు నెలలుగా మున్సిపల్ కార్మి కులకు జీతాలు రాకపోవడంతో కుటుంబాలు ఎలా గడుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి ప్రతినెల జీతాలు, సబ్బుల బిల్లులు, ఇతర సామాగ్రి అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక అధ్యక్షులు అనపర్తి వెంకన్న, కార్యదర్శి కత్తుల సైదులు, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి,నాగరాజు, రమేష్, కలమ్మ చంద్రమ్మ,ముత్తమ్మ, రవమ్మ,అలివేలు, రేణుక పాల్గొన్నారు.



ఘనంగా గాంధీజీ పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-చండూరు

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు.. ముఖ్యంగా చండూరు పట్టణంలో కాన్వాయ్ తో ముఖ్యమంత్రి పర్యటించి రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, మహాత్మా గాంధీ, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ పాఠశాల స్వపరిపాలన దినోత్సవం వేడుకలలో ముఖ్యమంత్రి సాగు, తాగునీటి పథకాలకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం జరుగుతున్న సమయంలోనే విపక్షాలైన బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ (ఎం) పార్టీ కార్యకర్తలు చర్లగూడెం ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, చండూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలను, మోడల్ స్కూల్ ను, గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, చండూరు నుండి గుర్రంపోడు, నాంపల్లి మండల కేంద్రాలకు డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందిస్తూ సీఎం మాట్లాడుతూ ఒక సంవత్సర కాలంలో ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు. చండూరు ప్రధాన రహదారిలో సీఎం కాన్వాయ్ వెళుతున్న సమయంలో మున్సిపాలిటీ కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు రావడంలేదని, యూనిఫామ్, షఉ, సబ్బులు, నూనె రావడం లేదని ధర్నా నిర్వహిస్తుంటే అట్టి ధర్నా కార్యక్రమం దగ్గర సీఎం కాన్వాయ్ ఆపి, మున్సిపల్ కార్మికుల వద్దకు వెళ్లి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, తక్షణమే మీకు బకాయి ఉన్న జీతాలు అందిస్తామని, యూని ఫామ్, షూ, సబ్బులు, నూనె వెంటనే అందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ దృశ్యాలను చూసిన ప్రజలు పాఠశాల యాజమాన్యంతో పాటుగా, ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా సి. హెచ్. శ్రవణ్, మునుగోడు ఎమ్మెల్యేగా కె. సాయిరాం, డిఇఓగా ఎం. శ్రీ తేజస్విని, ఎస్పీగా ఎస్. కావ్య శ్రీ, కలెక్టర్‌గా నిహారిక, కరస్పాండెంట్ గా ఎం. చందన, ప్రిన్సిపాల్ గా అభినవ్ కుమార్, మంత్రులుగా కె. శివప్రసాద్, ఎ. శివ చరణ్ తేజ, జె. హేమలత, వి. దీక్షిత తమ పాత్రలను అద్భుతంగా పోషించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న విద్యార్థులంతా మాట్లాడుతూ తమ అనుభవాలను, భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

